విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 23, డిసెంబర్ 2022

మాజీ ఎమ్మెల్యే భూమా ఔదార్యం

- నంద్యాల జర్నలిస్టులకు 5 లక్షల ఇన్సూరెన్స్ సదుపాయం
- సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో మీడియాకు ఓపి ఉచితం
- మాజీ ఎమ్మెల్యే భూమా

విశాలాంధ్ర - నంద్యాల : పట్టణంలో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా

జర్నలిస్టులకు రూ.5 లక్షల ఇన్సూరెన్స్ సదుపాయం తన స్వంత నిధులతో అందిస్తున్నట్లు టిడిపి నియోజవర్గ ఇంఛార్జి, నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు. గురువారం పట్టణంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నిత్యం ఎంతో వొత్తిడి జీవితం అనుభవించి ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ ప్రజా సమస్యలను పాలకుల తప్పులను ఎత్తిచూపి సమాజ అభ్యుదయానికి జర్నలిస్టుల కృషి అభినందనీయమన్నారు. రాయల్ సుందరం ఇన్సూరెన్స్ ద్వారా ప్రమాద సాధారణ పాక్షిక అంగవైకల్యం జరిగినా భీమా వర్తిస్తుందని ఎన్నోరకాల దీర్ఘకాలిక వ్యాధులకు ఆసుపత్రి వైద్యానికి ఈ ఇన్సూరెన్స్ పథకం వర్తిస్తుందన్నారు. పట్టణంలోని సెవెన్ హిల్స్ యాజమాన్యం మారుతి కుమార్ సౌజన్యంతో ప్రతి జర్నలిస్టుకు సెవెన్ హిల్స్ హాస్పిటల్‌లో ఓపి ఉచితంగా అందించేందుకు, ఇన్వెస్టిగేషన్ టెస్ట్‌లలో 50శాతం డిస్కౌంట్ వచ్చేలా ఏర్పాటు చేశామన్నారు. ఇందుకోసం ముందుకు వచ్చిన సెవెన్ హిల్స్ అధినేత మారుతికుమర్‌ను భూమా అభినందించారు. ప్రతి ఒక్క జర్నలిస్టు ఈ సౌకర్యం అందుకోవాలని అవసరమైన డాక్యుమెంట్లు తమ కార్యాలయంలో అందించాలని భూమా ఈ సందర్భంగా కోరారు.

ఒకే ఒక్కడు - రిజిస్టర్‌లో నలుగురి సంతకాలు

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మానస పుత్రిక

సచివాలయ వ్యవస్థ. అయితే ఆ సచివాల యంలోని ఉద్యోగుల తీరు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకువస్తోంది. రాష్ట్ర ప్రభు త్వం ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలన్న ఉద్దేశంతో గ్రామ సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చింది. వివరాల్లోకి వెళితే గురువారం మండలంలోని బోడెమ్మనూరు గ్రామ సచివాలయంలో ఒకే ఒక ఉద్యోగి వెల్ఫేర్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్నారు. అయితే హాజరు పట్టికలో వెల్ఫేర్ అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, గ్రామ వ్యవసాయ సహాయకులు, ట్రాన్స్కో ఉద్యోగి హాజరైనట్లు సంతకాలు చేశారు. వెల్ఫేర్ అసిస్టెంట్ కార్యాలయంలో ఉండగా, మిగిలిన ఉద్యోగులు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించేందుకు బయటకు వెళ్లారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి మెటర్నరీ సెలువుల్లో వెళ్లారు. ఇన్చార్జిగా హరివరం కార్యదర్శి రాజశేఖర్ కు అప్పగించగా జీతాల బిల్లు నిమిత్తం మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లారు. ఏఎన్ఎం గత రెండు రోజులుగా రిజిస్టర్లో సంతకాలు కూడా చేయలేదు. మిగిలిన ఉద్యోగులు ఎప్పుడు కార్యాలయానికి వస్తారో రారో కూడా తెలియని పరిస్థితి. సచివాలయ ఉద్యోగులు తమకు ఇష్టం వచ్చినప్పుడు మాత్రమే కార్యాలయానికి వస్తారని, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై మండల పరిపాలన అధికారి సత్యన్నను వివరణ కోరగా సచివాలయ ఉద్యోగులపై విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.

సచివాలయంలోని రికార్డులకు భద్రత ఎక్కడ...?

▶ రెండు, నాలుగు సచివాలయంలో దొంగల బీభత్సం

విశాలాంధ్ర - పాణ్యం : మండల కేంద్రంలో గల రెండు,నాలుగు సచివాల యంలో గత రాత్రి దొంగల బీభత్సం చేసిన సంఘటన చోటు చేసుకుంది. గ్రామపంచాయతీ సిబ్బంది పనులు చేయడానికి వెళ్లి చూడగా సచివాలయా లు తాళాలు పాలకొట్టడంతో వెంటనే పోలీసులకు అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగింది. సమా చారం అందుకున్న స్థానిక ఎస్సై సుధాకర్ రెడ్డి, సిసిఎస్ సిఐ రామకృష్ణ తన సిబ్బందిచే రెండు సచివాలయంలో పరిశీలించి వెంటనే క్లూస్ టీంను రంగంలోకి దింపారు. క్లూస్ ఎస్ఐ భరత్ సిబ్బందితో సచివాలయంలోని పలు రూములను దొంగ తనం ఎలా జరిగిందో పరిశీలించారు. నాలుగవ సచివాలయంలో సుమారు 4500 రూపాయలు నగదును దొంగలించారు. రెండవ సచివాలయంలో పలు రికార్డులను

చెల్లాచెదురు చేయడం జరిగింది. దీనిని బట్టి సచివాలయంలో రికార్డులు అభద్రత భావంతో ఉన్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. దొంగలు బీభత్సం చేయడంతో సచివాలయంలో రికార్డులకు భద్రత ఎక్కడ అన్న ప్రశ్నార్థకంగా మిగిలిపోయింది. దీనితో మండల కేంద్రంలో వరుస దొంగతనాలతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. స్థానికంగా కూతవేటు దూరంలో పోలీస్ స్టేషన్ ఉన్న వరుస దొంగతనాలతో నిఘా వైఫల్యం చెందినట్లు ప్రజలు చర్చించుకుంటు న్నారు. ఇప్పటివరకు మండల కేంద్రంలో వరుస దొంగతనాలు చోటు చేసుకుంటున్నా దొంగలను కనిపెట్టడంలో,దొంగతనాలు జరగకుండా చేయడంలో పోలీసులు వైఫల్యం చెందారని మండల ప్రజలు చర్చించుకుం టున్నారు. ఇప్పటికైనా పోలీసులు మండల కేంద్రంలో రాత్రి వేళల్లో నిఘా పెంచి దొంగతనాలు జరగకుండా చూడాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

నిర్మాణం పనుల పరిశీలన

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : మున్సిపాలిటీ 21 వ వార్డులో నిర్మిస్తున్న

అర్బన్ హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులను ఆ వార్డు కౌన్సిలర్ బోయ లక్ష్మమ్మ గురు వారం నాడు పరిశీలిం చారు. మాట్లాడుతూ సుమారు కోటి రూపాయల నిధులతో నిర్మించిన పట్టణ ఆరోగ్య కేంద్రం నిర్మాణం అత్యంత వేగవంతంగా పూర్తి కావచ్చిందని అన్నారు. గౌరవ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, చైర్ పర్సన్ మారూఫ్ ఆసియా సహకారంతో వీఆర్ ఎస్పీ క్వార్టర్స్ పక్కన ప్రారంభించిన ఏడాదికే పనులు పూర్తి కావడం హర్షణీయం అన్నారు. ఈపాటికే భవన నిర్మాణంతో పాటు పెయింటింగ్ చేయడం జరిగిందన్నారు. కేవలం విద్యుత్ పనులు పూర్తి కావాల్సి ఉందన్నారు. ఈ అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణం వల్ల పట్టణంలో అర్బన్ కాలనీ, వెంగల రెడ్డి నగర్, అయ్యవ రెడ్డి నగర్ తో పాటు దుద్యాలరస్తా జగనన్న కాలనీకి చెందిన పట్టణ పేద ప్రజలకు ఉచిత వైద్య స్వాకర్యం లభిస్తుందన్నారు. అతి తక్కువ సమయంలో ఆసుపత్రి నిర్మాణం పూర్తి కావడానికి సహకరించిన ఎమ్మెల్యే, చైర్ పర్సన్, మున్సిపల్ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభిస్తారన్నారు.

బీసీ బాలతిమ్మారెడ్డి అనారోగ్యంతో మృతి

విశాలాంధ్ర - బనగానపల్లి : బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి

అన్న బీసీ బాల తిమ్మారెడ్డి గురువారం సాయంత్రం కర్నూల్ కిమ్స్ ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ 6 గంటల సమయంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈయన ఉదయం అస్వస్థకు గురి కావడంతో కర్నూల్ కిమ్స్ ఆస్పత్రికి కుటుంబ సభ్యులు హుటాహుటిన తరలించడం జరిగింది . చికిత్స పొందుతూ కోలుకోలేక సాయంత్రం 6 గంట సమయంలో మరణించడం జరిగింది. కీర్తిశేషులు బిసి గురెడ్డి కీర్తిశేషులు బీసీ లచ్చమ్మ నలుగురు కుమారుల్లో బిసి బాల తిమ్మారెడ్డి మొదటి సంతానం. 2014,2019 ఎన్నికల్లో బీసీ జనార్దన్‌రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయడం జరిగింది. బనగానపల్లి నియోజకవర్గంలో మంచి మనసున్న నాయకునిగా పేరు ప్రఖ్యాతలు పొందారు. బిసి బాల తిమ్మారెడ్డికి భార్య ముగ్గురు కూతుర్లు కలరు. బిసి బాల తిమ్మారెడ్డి మృతితో బీసీ కుటుంబంలో ఉమ్మడి జిల్లాలో టిడిపి కుటుంబంలో విషాదం నెలకొంది.

కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - నందికొట్కూరు : నియోజకవర్గ పరిధిలోని జూపాడుబంగ్లా

మండలం పారుమంచాల గ్రామానికి చెందిన తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ధర్మారెడ్డి కుమారుడు స్వర్గీయ చంద్రమౌళి రెడ్డి భౌతిక గాయాని గురువారం నియోజక వర్గ ఎమ్మెల్యే ఆర్థర్ సందర్శించి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గ్రామ సర్పంచ్ ప్రకాశం, నందికొట్కూరు మున్సిపల్ కౌన్సిలర్లు మొల్ల జాకీర్ హుస్సేన్, ఉండవల్లి ధర్మారెడ్డి,మండల వైసీపీ నాయకులు జంగాల పెద్దన్న, నందికొట్కూరు సింగిల్ విండో అధ్యక్షులు సగినేల ఉషనయ్య,తమ్మడపల్లి విక్టర్, ఇతర వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపితో కలిసి పనిచేయుటకు సిద్ధంగా లేరు

విశాలాంధ్ర - నంద్యాల : బిజెపితో కలిసి పోటీ చేసే పార్టీలతో ముస్లిం ప్రజా సంఘాలు పనిచేయడానికి సిద్ధంగా లేరని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి యూనుస్ అన్నారు. మన రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం చేసిన బిజెపి, రాష్ట్రాల హక్కులను ఫెడరల్ రాజ్యాంగ వ్యవస్థను భంగం కలగజేస్తూ అనేక ముస్లిం ప్రజా సంఘాల నాయకులపై కార్యకర్తలపై బిజెపి రాష్ట్రాల్లో కేసులు పెట్టడం, దాడులు చేయడం చంపడం జరుగుతుందన్నారు. త్రిపురల్లో సిపిఎం కార్యకర్తలను చంపడం, అనేకమంది కార్యకర్తలు గాయపరచడం, దాడి చేయడం,ముస్లింలు నివసించే ప్రాంతాల్లో ఢిల్లీ,ఉత్తరప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో, గుజరాత్లోమారణహెూమ్‌సృష్టించి మతోన్మాదాన్ని పెంచుతుందన్నారు. బిజెపితో కలిసే పార్టీలతో ముస్లిం రాజకీయ పార్టీలు చేయబోమని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి యూనుస్ తెలియజేశారు.

కరోనా పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి మరోసారి ప్రబలే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వం అప్రమత్తం చేసిన తరుణంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారిణి శివలింగమ్మ తెలిపారు. గురువారం మండలంలోని పెద్దయమ్మనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో కరోనా పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జ్వరం, జలుబు, దగ్గు, నొప్పులు ఉన్నవారు కరోనా పరీక్షలు చేయించుకోవాలన్నారు. గర్భవతులుగా గుర్తించిన మహిళలను తప్పనిసరిగా మూడు నెలల లోపే అంగన్వాడి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వారి జాబితాను నమోదు చేసుకోవాలన్నారు. రక్తహీనత లోపం లేకుండా పౌష్టికాహారం సక్రమంగా తీసుకునేలా,ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం చేసుకునేందుకు ఆరోగ్య కేంద్రాల్లో ఉన్న మెరుగైన సేవలను వారికి తెలియజేయాలన్నారు. సమావేశంలో హెల్త్ సూపర్వైజర్ మునిస్వామి ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : పట్టణంలోని నంద్యాల టర్నింగ్ లో ఘోర రోడ్డు ప్రమాదం గురువారం జరిగింది. వివరాలు ఆత్మకూరు డిపోకు చెందిన ప్రవేట్ ఆర్టీసీ బస్సులో నంద్యాలకు వెళ్లేందుకు ఆత్మకూరు పట్టణానికి చెందిన పోస్టల్ డిపార్ట్మెంట్ రిటైర్డ్ ఉద్యోగి గాజుల సిద్దయ్య తన భార్య గాజుల రాజమ్మను బస్సులో ఎక్కించి బస్సు దిగుతున్న క్రమంలో బస్సు గాను కాలు పై ఎక్కడంతో కాలుకు తీవ్ర గాయాలు కావడం జరిగింది. హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. పోలీసు లు బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఫిట్ నెస్ లేకుండా బస్సులు నడుపుతున్న నారాయణ పాఠశాలల యాజమాన్యం

విశాలాంధ్ర - నంద్యాల : పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకొని వెళు తున్న నారాయణ స్కూల్ బస్ లను సీజ్ చేయాలని నంద్యాల జిల్లా రవాణాధికారి నిరంజన్ రెడ్డికి ఎఐఎస్ఎఫ్ నేతలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ధనుంజయుడు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఉన్నటువంటి నారాయణ స్కూల్ యాజమాన్యం వ్యాన్ ఫీజుల పేరుతో ఒక్కొక్క విద్యార్థి నుండి వేలకు వేలు వసూలు చేసి 30 మంది పట్టే స్కూల్ బస్సులో 50 మంది విద్యార్థులను ఎక్కించుకొని వస్తున్నారని,

ఇదేంటని ప్రశ్నించిన విద్యార్థుల తల్లిదండ్రులపై నారాయణ స్కూల్ యాజమాన్యం ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోపొమ్మంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారన్నారు. ఫిట్ నెస్ లేనటువంటి నారాయణ స్కూల్ బస్సులను సీజ్ చేయాలని లేని పక్షంలో ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా రవాణా రవాణా శాఖాధికారి కార్యాలయం ఎదుట ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నంద్యాల పట్టణ ఆర్గనైజింగ్ కార్యదర్శి మనోహర్, ఏఐఎస్ఎఫ్ నాయకులు సుమన్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామంలో గల గంగుల

తిమ్మారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ దేవిషెట్టి శ్రీనివాసులు, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది సమక్షంలో క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ కసెట్టి పాపోడు, మరియు రత్నాకర్, లు క్రిస్మస్ యొక్క సందేశం గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. సమాజంలోని ప్రజలందరి పట్ల జాలి, దయ, కరుణ, ప్రేమ, క్షమ గుణం కలిగి ఉండటమే నిజమైన క్రిస్మస్ అని వివరించారు. ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి సోదర భావంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అంతకముందు ఉదయం గణిత శాస్త్ర పితామహుడు సీ వీ రామానుస్ చిత్రపటానికి పూలమాలలలు వేసే అయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కరిముల్లా భాష, బాల చింతలయ్య, రాజ గోపాల్ చెన్నుడు,రాజు,విక్టర్,మేరీ మెర్లిన్, మరియు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

పేద విద్యార్థికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : అనంత కళాశాలలో ఇంటర్ విద్యను అభ్యసిస్తున్న పేద

విద్యార్థి రుద్రవరం గ్రామానికి చెందిన వంశీకి అనంత కళాశాల అధినేత అనంత రామసుబ్బారెడ్డి 6500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ అనంత కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం సిఇసి చదువుతున్న వంశీ ఈనెల 17న మోటార్ సైకిల్ పై ఇంకో వ్యక్తితో కలిసి కోవెలకుంట్లకు వెళ్లి తిరిగి రుద్రవరం కు వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో వంశీ గాయపడగా వంశీతో పాటు ఉన్న మరో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. వంశీకి గాయాలు కావడంతో కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడన్నారు. వంశి పేద విద్యార్థి కావడంతో అనంత కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులతో విరాళాలు పోగుచేసి 6500 రూపాయల నగదును వంశి బంధువులకు అందజేయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వెంకటేశ్వర్లు, నాగలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా పివి రావు వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - బనగానపల్లె : పట్టణంలో మాలమహానాడు రాష్ట్ర

ఉపాధ్యక్షుడు కేడం.సుబ్బరాయుడు ఆధ్వర్యంలో పి.వి రావు 17వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కెడం సుబ్బరాయుడు మాట్లాడుతూ పి.వి రావు ఆయన దళితులకు చేసిన సేవ మరువలేనిది అన్నారు.దళితులు అందరు తను చేసిన మేలులను గురుతుకు పెట్టుకోవాలన్నారు. ఎస్సీ వర్గీకరణ అడ్డుకోవడం కోసం తన ఉన్నతమైనా ఉద్యోగం సైతం వదులుకొని మాలలు అందరిని కలిసి పర్యటించి అసెంబ్లీని ముట్టడించిన పోరాట యోధుడు పి.వి.రావు గుర్తు చేశారు. మాలల మధ్య మాదిగల మధ్య చంద్రబాబు నాయుడు పెట్టిన చిచ్చు ఎస్సీ వర్గీకరణ అన్నారు. పి. వి. రావు ఎస్సీల కోసం ఎంతో పోరడారు అన్నారు. వర్గీకరణను రద్దు చేయడానికి ఢిల్లీ వెళ్లి సుప్రీం కోర్టులో ఎస్సీ వర్గీకరణను రద్దు చేయించిన గొప్ప వ్యక్తి పి.వి. రావు అన్నారు. బెలుం కంబయ్య, కైప శిఖమని, వెంకటేశులు, అప్పలపురం సత్యరాజు, కృష్ణగిరి ప్రసాద్, సుబ్బరాయుడు మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు.

హౌసింగ్ పై సమీక్ష సమావేశం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు హౌసింగ్ నిర్మాణాలపై హౌసింగ్ ఏఈ మద్దిలేటి తో కలిసి ఎంపీడీవో సుబ్బరాజు సమీక్ష సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ప్రధానమంత్రి ఆవాజ్ ప్లస్,కర్నూల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కూడా) వాటిపై తాజా ప్రగతినివేదికల ఆధారంగా సమీక్షించారు.ఆవాజ్ ప్లస్ కింద 814 ఇండ్లు మంజూరయ్యాయని, కూడా కింద927 ఇల్లు మంజూరు చేయడం జరిగిందని,వీటిలో 156 గృహాల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు.మిగిలినవి వివిధ దశలలో ఉన్నాయని తెలిపారు.ఇప్పటివరకురు 5,41,77,228 లు ఇండ్ల నిర్మాణాలకు ఖర్చు పెట్టడం జరిగిందని తెలిపారు.సమీక్ష సమావేశంలో వర్క్ ఇన్స్పెక్టర్ సురేంద్ర,డాటా ఎంట్రీ ఆపరేటర్ అశోక్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

క్రీడాకారులకు క్రీడాదుస్తులు పంపిణీ

విశాలాంధ్ర - మహానంది : నంద్యాల జిల్లా మహానంది గ్రామంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉన్న 20 మంది వాలీబాల్ క్రీడాకారులకు కర్నూలు కు చెందిన అర్కే ఎస్ ఇన్నో గ్రూప్స్, అచీవ్ ఎంట్రప్రెన్యూర్స్ అకాడమీ సిఈఓ సంస్థ అధినేత రవికుమార్ సాగర్ ఉచితంగా క్రీడా దుస్తులను పంపిణీ చేసినట్లు ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్ బి. అంబమ్మ తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ సాగర్ మాట్లాడుతూ పేద విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించి వారిలో ఉన్న కళను వెలితీయడమే ధ్యేయమన్నారు. పాఠశాల అభివృద్ధికి తోడ్పడతానని, పేద విద్యార్థులకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు మహబూబ్ బాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

హ్యాండ్ బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత

పాఠశాలకు చెందిన 9 మంది విద్యార్థినీ విద్యార్థులు రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయులు సోమశేఖర్ తెలిపారు. ఇటీవల కర్నూల్ ఉమ్మడి జిల్లాలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీలలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని తెలిపారు. హ్యాండ్ బాల్ అండర్ 14 నందు హరిప, చరిత, రాజు, జీవన్, అండర్ 17నందు ఉదయ్, దస్తగిరి సాహెబ్,నరేష్,నూర్జాన్ బి,లావణ్యలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యా రన్నారు. గురువారం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.ఈనెల 30న అండర్ 14నందు అనంతపురంలో, జనవరిలో అండర్ 17నందు ప్రకాశం జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వైవిఎస్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-వెలుగోడు : మైనార్టీలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని మా హృదయాలను దోచుకున్న మహా మనిషి శిల్పా అని వెలుగోడు మైనార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక వైసీపీ కార్యాలయంలో గురువారం మైనారిటీల సమావేశం జరిగింది.వారు మాట్లాడుతూ వెలుగోడు జామియా మస్జిద్ నిర్మాణానికి రూ.2 కోట్ల 15 లక్షలు మరియు రోఖియాఖి దర్గా నిర్మాణానికి రూ.30 లక్షలు మరియు షాదిఖాన అభివృద్ధి కొరకు 45లక్షలు నిధులు ప్రభుత్వం ద్వారావిడుదల చేయించారని అన్నారు. మైనారిటీల అభివృద్ధికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేయడం ఇదే ప్రథమమని, విశేష కృషి చేసిన శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే మైనార్టీల బాంధవుడు, శిల్పా చక్రపాణి రెడ్డి మైనారిటీల పై ఎనలేని ప్రేమ కురిపించే మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలియాస్ ఖాన్, అమీర్ అలీ ఖాన్, సులేమాన్,ఆసిఫ్అలీఖాన్,బుడేబాఇక్బాల్, వలి, షంషీర్,నసీరుద్దీన్,ఆరిఫ్,మొహమ్మద్‌హుస్సేన్‌పట్టణమైనార్టీలు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు శ్రీనివాస రామానుజన్

విశాలాంధ్ర - అవుకు : గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ అందరికీ ఆదర్శప్రాయుడని అవుకు జడ్పిటిసి చల్ల శ్రీలక్ష్మీభగీరథ్ రెడ్డి అన్నారు. పట్టణంలోని మోడల్ స్కూల్, బాలుర, బాలికల మరియు మదర్ మోడల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా గణిత దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మోడల్ స్కూల్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చల్లా శ్రీలక్ష్మీభగీరథ్ రెడ్డికి మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినిలు ఘన స్వాగతం పలికారు. ఆమె శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. విద్యార్థినీ, విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ గురించి చక్కగా వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తమిళనాడులో పుట్టిన శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్ర పితామహుడుగా పేరుపొంది భారతదేశానికే కాకా ప్రపంచానికే ఆదర్శప్రాయుడని అన్నారు. ప్రతి విద్యార్థినీ, విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు రామానుజన్ ను ఆదర్శంగా తీసుకుని మరో రామానుజన్ లాగా ఎదగాలని అన్నారు. పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు పారితోషకాన్ని అందిస్తానని, పేద విద్యార్థిని విద్యార్థులకు అండగా ఉంటానని అన్నారు. అనంతరం క్విజ్,వ్యాసరచన, డ్రాయింగ్ తదితర పోటీలలో గెలుపొందిన విజేతలకు సొంత నిధులతో బహు మతులను అందించారు. పాఠశాల ప్రిన్సిపల్‌సుబ్బరాయుడు,గణిత ఉపాధ్యా యులు స్వామి,రమణ, నిర్మల, ఉపాధ్యాయులు మునీంద్ర, బషీర్,సాంబశివ,ముఖేష్, మున్నా,రమణ,సౌజన్య, భాను,శ్రీలత, దస్తగిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 135వ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవమును ప్రిన్సి పల్ చదువుల ప్రశాంతి ఆధ్వర్యంలో అవుస్మ ఆళ్లగడ్డ పట్టణంలోని గౌతమ్ మోడల్ హైస్కూల్లో కరస్పాండెంట్ విక్టర్ బాబు, నంద్యాల డివిజన్ అధ్య క్షులు టి అమీర్ భాష పాల్గొని శ్రీనివాస

రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. గణిత దినోత్సవ కేక్ కట్ చేసి ఉపాధ్యాయులు, విద్యా ర్థులు గణిత దినోత్సవ శు భాకాంక్షలు తెలువుకొని ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజమును నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి, చంద్రావతి, శశిరేఖ, వీరారెడ్డీ పాల్గొన్నారు.

వరుస దొంగతనాల నుండి ప్రజలను కాపాడండి

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : పట్టణంలోని పలు వీధులతో పాటు శివారు కాలనీ లో జరుగు తున్న వరుస దొంగతనాల నుంచి ప్రజ లను కాపాడా లని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఎ. రణధీర్, మండల కార్యదర్శి నరసింహ నాయక్, పట్టణ నాయకులు ఎన్ స్వాములు, ఏ సురేంద్ర, డి.రామ్ నాయక్‌లు కోరారు. వారు మాట్లాడుతూ పట్టణం లోని స్వరాజ్ నగర్, వెంగళరెడ్డి నగర్, సాయిబాబా కాలనీ తదితర కాలనీలతో పాటు పట్టణ శివారులో జగనన్న కాలనీలలో దొంగతనాలు ఈ మధ్యకాలంలో పెరిగాయన్నారు. వరుస దొంగతనాల తో పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారన్నారు. అదేవిధంగా మహిళలు మధ్యాహ్న సమయంలో పిల్లలకు భోజనాలు తినిపించేందుకు పాఠశాలలకు వెళ్లిన సమయంలో అదునుగా భావించిన దొంగలు పట్టపగలే బరితెగిస్తున్నారన్నారు. పట్టణంతోపాటు శివారులోని జగనన్న కాలనీల లో దొంగలు పడి తాళాలు పగలగొట్టి బంగారు ఆభరణాలు నగదు మోటార్ సైకిల్స్ ఆటోలు అపహరిస్తున్నారన్నారు. ప్రజలు రద్దీగా తిరిగే వీధులలో కూడా దొంగలు స్వైర విహారం చేయడం ఆశ్చర్యానికి గురి చేస్తుందన్నారు. పోలీస్ అధికారులు దొంగతనాల నుంచి ప్రజలను కాపాడాలని రాజధానికి వెళ్లే మార్గంలో ఉన్న ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌కి సిబ్బందిని పెంచాలని సిపిఎంగా వారు డిమాండ్ చేశారు.

26న సీసీఐ 98వ ఆవిర్భావ దినోత్సవాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : డిశంబరు 26న సీపీఐ 98వ ఆవిర్భావ దినోత్సవం ను జయప్రదం చేయాలని సీపీఐ

జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య గురువారం ఒక ప్రకటనలో కోరారు. భారత కమ్యూనిస్టుపార్టీ 1925 సంవత్సరం డిసెంబర్ 26వ తేదీ నాడు భారతదేశంలో కాన్పూర్ నగరంలో ఆవిర్భవించిందన్నారు. ఆనాడు బ్రిటిష్ వాడు భారతదేశాన్ని పరిపాలిస్తున్నాడని దేశానికి స్వతంత్రం కావాలని జరిగిన స్వాతంత్ర పోరాటంలో అగ్రభాగాన ఉండి పాల్గొని నాటి జాతీయ నాయకులు అనేకమంది కాన్పూర్, మీరట్, కుట్రకేసుల్లో ఇరుక్కొని ,అనేక మంది ప్రాణాలు త్యాగాలు చేశారన్నారు.దేశానికి సంపూర్ణ స్వరాజ్యం కావాలని మొట్టమొదట తీర్మానం చేసిన ఏకైక పార్టీ సీపీఐ అన్నారు. దేశానికి స్వాతంత్రం సాధించడంలో సీపీఐ ప్రముఖ పాత్ర పోషించిందన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత మనిషిని మనిషి దోపిడీ చేసే వ్యవస్థ స్థానంలో సోషలిజం రావాలని,దోపిడీ లేని సమసమాజం రావాలని, రాజాభరణాలు రద్దుకోసం బ్యాంకులజాతీయకరణ కోసం, భూ సంస్కరణలు చట్టం కోసం, కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలు చేసి సాధించిందని, దున్నేవాడికే భూమి కావాలని దేశవ్యాప్తంగా పేదప్రజలను కూడగట్టి భూపోరాటాలు నిర్వహించి లక్షలాది ఎకరాలను పేదప్రజలకు పంపిణీ చేసిన చరిత్ర సీపీఐ కి ఉందన్నారు. సీపీఐ 98వ వార్షికోత్సవాలు డిసెంబర్ 26 వ తేదీ నాడు దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటుందని, కర్నూలు జిల్లాలో అన్ని శాఖల్లో సీపీఐ 98 వార్షికోత్సవ వేడుకలను ఘనంగా పతాకావిష్కరణలు, సభలు, ర్యాలీలు, నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య పిలుపునిచ్చారు.

జగన్ వల్లే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - హొళగుంద : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్

జగన్మోహన్ రెడ్డి వల్లే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వైకాపా నాయ కుడు మేలాగిరి అన్నారు. వందవాగలిలో గురువారం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బర్తే కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు. వైయస్ జగన్ కేకులు కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు ఈ సందర్భంగా వైకాపా నాయకుడ మేలాగిరి మాట్లాడుతూ వైయస్ జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీల ప్రకారంగా రాష్ట్ర ప్రజలకు నవరత్నాల పేరిట అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్ని హామీలను నెరవేర్చాలని అన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం వారి సోదరులు గుమ్మనూరు శ్రీని వాసులు గుమ్మనూరు నారాయణస్వామి ఆధ్వర్యంలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని కొనియాడారు కార్యక్ర మంలో వైకాపా నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, కురి జయన్న వాలం టీర్లు తిమ్మప్ప ,వెంకటేష్, ఈరన్న, హనుమేష్, గ్రామ సచివాలయం సిబ్బంది రత్నకుమారి, హుస్సేన్బీ, గోవిందు, ఆ గ్రామ కార్యదర్శి రామ శేష యాదవ్ ప్రజలు పాల్గొన్నారు.

నకిలీ బంగారంతో బురిడీ కొట్టించి దొంగతనం చేసిన మహిళపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కోసిగి : నకిలీ బంగారం తీసుకొచ్చి, ఆపై దొంగతనం చేసిన ఘటన స్థానిక ఎనిమిదో వార్డులోని మారెమ్మ దేవాలయం దగ్గర చోటుచేసుకుంది. బాధితురాలు ఆనందమ్మ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఓ గుర్తు తెలియని మహిళ గత 15 రోజుల క్రితం బాధితురాలు ఆనందమ్మ దగ్గరకు వచ్చి తన ఇంట్లో వాళ్లకి క్యాన్సర్ వచ్చిందని తనకు అర్జెంటుగా 30వేల రూపాయలు నగదు కావాలని చెప్పడం జరిగిందని,అయితే బాధి

తురాలు తన దగ్గర అంత డబ్బు లేదని వేరే వాళ్ళ దగ్గర చూస్తాలే అని హామీ ఇవ్వడం జరిగింది.కిలాడి లేడీ తన దగ్గర బంగారం ఉందని ఆ బంగారాన్ని కుదువ పెట్టుకుని డబ్బులు ఇవ్వాలని అనడంతో మానవతా దృక్పథంతో బాధితురాలు తన దగ్గర ఉన్న 30000 రూపాయలు తీసి మహిళకు ఇవ్వడం జరిగిందని తెలిపింది.బంగారం కుదువ పెట్టుకున్న నాలుగైదు రోజుల తర్వాత బాధితురాలు ఆనందమ్మ ఏదో అనుమానంతో రావడంతో పక్కనే ఉన్న గోల్డ్ షాప్ దగ్గరకు వెళ్లి ఈ బంగారం అసలుదా, నకిలీదా అన్ని తెలుసుకోవడం జరిగిందనీ , బంగారు షాప్ వ్యక్తి కేవలం రింగులో 60 శాతం మాత్రమే బంగారం ఉందని ,కమ్మలు మాత్రం ఇత్తడివి అని చెప్పడంతో బాధపడుతూ ఇంటికి వచ్చేసింది. బురిడీ కొట్టించిన మహిళకు పది రోజుల నుంచి ఫోన్ చేస్తున్న స్పందించే పోయేసరికి ఒకరోజు బాధితురాలి ఫోన్ ఎత్తడంతో ఆ మహిళకు ఆనందమ్మ తన దగ్గర తీసుకున్న దాని కంటే మరో 10 వేలు ఎక్కువ ఇస్తానని తన దగ్గరకు రావాలని చెప్పడంతో బురిడీ కొట్టించిన మహిళ ఇంటి దగ్గరికి వచ్చేసిందని, ఇంట్లో టీ తీసుకో రావాలని చెప్పడంతో ఇంటిలోకి వెళ్లేసరికి తన అంగడిలో ఉన్న 20వేల రూపాయల నగదు పదివేలు విలువ చేసే సెల్ఫోన్ దొంగిలించుకుని పరారైనట్లు బాధితురాలు కన్నీరు మున్నీరయింది.దొంగతనం చేసినట్లు గ్రహించిన ఆనందమ్మ వెంటపడిన ఫలితం దక్కలేదు అక్కడి నుంచి ఆమె దగ్గర నుంచి తప్పించుకుని పరారైనట్లు బాధితురాలు తెలిపింది. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని, పోలీసులు స్పందించి తనకు నకిలీ బంగారంతో బురిడీ కొట్టించి,దొంగతనం చేసిన మహిళను గుర్తించి కేసు నమోదు చేసి,చర్యలు తీసుకోవాలని బాధితురాలు కోరింది.

విద్యకు మించిన ఆస్తి ఏముంది

విశాలాంధ్ర - చిప్పగిరి : ఆస్తులని వెంపట్లాడుతున్నారు తప్ప విద్యకు

మించిన ఆస్తి ఏముందని ఆదోని డిఆర్ విజయ్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన చిప్పగిరిలోని ఫాతిమా ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ క్రిస్మస్ వేడుకలకు ఆదోని డిఆర్ విజయ్ ముఖ్య అతిథులకు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలోనే విద్యార్థిని విద్యార్థినిలు ప్రారంభ దశ నుండి క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే వారు ఉన్నత శిఖరాలను చేరుకుంటారన్నారు. ఎన్ని ఆస్తులు సంపాదించిన విద్య లేకపోతే శూన్యమని కనుక విద్యార్థిని విద్యార్థినీయుల తల్లిదండ్రులు పిల్లలు చదువుకునేందుకు ప్రోత్సహించాలన్నా రు. ఫాతిమా ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు మధ్య కుటుంబంలో జన్మించి నిరుపేదలైన అనాథాలు 16మంది విద్యార్థినులకు అనంతపురం జిల్లా గుంతకల్ పట్టణానికి చెందిన విన్సెంట్ డి పాల్ పాఠశాల యూనిఫామ్ ను అనాథ పిల్లలకు ఉచితంగా అందజేయడం జరిగింది. అనంతరం క్రిస్మస్ పండగ సందర్భంగా పాఠశాలలోని ఆటల పోటీలు వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థినీయులకు మెడల్స్, ప్రశంస పత్రాలను అంద జేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయురాలు అజిత,కరస్పాండెంట్ సెల్వియా, ఉపాధ్యాయులు రష్మీ, మరియం,నాగరాజు, చంద్రమోహన్, వీరేష్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మీదే ప్రవహిస్తున్న మురుగునీరు

విశాలాంధ్ర - హొళగుంద : మార్లమడకి పంచాయితీకి మజరా గ్రామమైన

ముద్దటమాగిలో మురుగునీరు రోడ్డుపైనే ప్రవహిస్తున్నా యని ప్రజలు ఆరోపించారు. మంచినీటి ట్యాంకు నీరుతో పాటు మురికి నీరు రోడ్డు ప్రవహించడం రోడ్డంతా చిత్తడిగా బురదంగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ప్రజలు వాపోయారు. మురుగు నీటిలో దోమలు ఆవాసంగా ఉంటూ అభివృద్ధి చెందుతాయని రోగాలకు నిలయంగా మారిందని ప్రజలు విమర్శించారు. మురుగు నీటి వల్ల పరిసర ప్రాంతమంతా దుర్గంధం గా మారిందని దుర్గంధాన్ని భరించలేక నానా అవస్థలు పడుతున్నామని మురుగునీరు చిత్తడిలోనే రోజు నడుస్తున్నామని ప్రజలు స్పష్టం చేశారు. డ్రైనేజ్ సదుపాయం లేక మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తున్న పట్టించుకునే నాథుడు కరువయ్యారని ప్రజలు ఆరోపించారు . గ్రామంలో బోరు నీటిని త్రాగి రోగాలు గురవుతున్నామని ఫ్లోరైడ్ నీటిని త్రాగి కాళ్లు చేతులు శరీరమంతా నొప్పులుగా ఉన్నాయని అన్నారు కాలువ పక్కనే ఉన్నప్పటికీ ఎల్ఐసి కాలువ నీటిని భాగ్యం తమకు కలగలేదని ప్రజలు వాపోయారు. 20 కోట్ల రూపాయలతో మంచినీటి ట్యాంకు పైప్ లైన్ ఏర్పాటు చేసినప్పటికీ తమకు మంచినీరు కరువయ్యా యని ప్రజలు ఆరోపించారు సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని డ్రైనేజీ మంచినీటి సమస్యను తీర్చాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

నిరాశ్రయుల వసతి గృహం పరిశీలన

విశాలాంధ్ర - కర్నూలు : నగరంలోని అశోక్ నగర్ పంప్ హౌస్ ఎదురుగా

ఉన్న రాయలసీమ మహిళా సంఘ్ ఆధ్వర్యంలో నడపబడుతున్న మహిళా నిరాశ్రయుల వసతి గృహానికి లోక్ అదాలత్ జడ్జి గారైన శ్రీనివాసరావు గురువారం నిరాశ్రయులతో మాట్లాడి, వారికి పెన్షన్స్ ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. సేవా సంస్థ చైర్మన్ అయినా రాయలసీమ శకుంతలని ప్రభుత్వం నుండి ఏ విధమైన సహాయ సహకారాలు అందుతున్నాయి అని అడగడం జరిగింది. శకుంతల స్పందిస్తూ అందరూ అధికారులు వస్తున్నారు పోతున్నారు. నాకు గతంలో రావలసిన బిల్లులు రావడంలేదని తెలిపారు.ఐదు సంవత్సరాలైనా రాకపో వడం విడ్డూరంగా ఉంది అన్నారు.నేను,దాతల సహాయ సహకారాలతోనూ ఇక్కడ ఉన్న 28 మందిని చూసుకోగలుగుతున్నాను అని చెప్పడం జరిగింది. జడ్జి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత,పాటించి ఆరోగ్యంగా ఉండాలన్నారు. హెల్త్ ఆర్పి లక్ష్మి,మంజు భార్గవి, నిరాశ్రయులు పాల్గొన్నారు.

వైసీపీతోనే రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : వైసీపీ ప్రభుత్వం తోనే రాష్ట్రం అభివృద్ధి

చెందుతుందని మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని దొడ్డిమేకల గ్రామంలో గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గడపగడపకు మన ప్రభు ం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని ఆరా తీశారు. సంక్షేమ పథకాల ప్రధాత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరువ వద్దని కోరారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందకపోతే తన దృష్టికి తీసుకురావాలన్నారు. సచివాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వాలంటీర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వైసీపీ రాష్ట్ర యువనాయకులు ప్రదీప్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి,రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి,మాజీ ఎంపిపి రఘురామ్,రామాంజనే యులు, ఎంపీటీసీ సభ్యులు మల్లేష్, గజేంద్ర రెడ్డి, శివరామిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, విజయేంద్ర రెడ్డి, రామలింగప్ప, ఉరుకుందప్ప, ముక్కరన్న, అర్లప్ప, ఎంపీడీఓ వెంకటరమణప్ప, తాసిల్దార్ వీరేంద్ర గౌడ్, వ్యవసాయ అధికారి వరప్రసాద్, ఏఈలు మల్లయ్య, వేణు గోపాల్, నాగవేంద్రం, సాయికుమార్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఒక్కఛాన్స్ పేరుతో ప్రజలను మోసం చేసిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : పాణ్యం నియోజవర్గ పరిధిలోని కల్లూరు అర్బన్ 37వ వార్డులో గురువారం పాణ్యం మాజీ శాసనసభ్యులు గౌరు చరితరెడ్డి ఉల్చాల రోడ్డు బిల్డింగులో పర్యటించారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నార చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ఇంటింటికీ తిరిగి వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను అడిగి తెలుసుకుంటు రాబోయే ఎన్నికల్లో టిడిపి గెలిపించాల్సిన బాధ్యత ప్రజలదే అని అన్నారు. ఈనాడు మనం చూస్తూ ఉన్నాం రాష్ట్ర ఏ విధంగా అయిపోతుందో ఒక సారీ అర్థం చేసుకోవాలని ప్రజల్ని కోరారు. విపరీతంగా నిత్యావసర ధరలు పెరిగిపోతుయని ఏది కొనాలన్న భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్రలో రౌడీ రాజ్యం ఏర్పడి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆమె విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబుని ఆశీర్వదించాలని ప్రజల్ని కోరారు ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు కె.పార్వతమ్మ,37వ వార్డు ఇంచార్జి కృష్ణవేనమ్మ, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేష్‌గౌడ్, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు గంగాధర్‌గౌడ్, వార్డు నాయకులు శివతేజ, కోట్ల తిమ్మారెడ్డి, ఖాదర్, అర్బన్ నాయకులు ధనుంజయ మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

విశాలాంధ్ర - నందవరం : ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్ర ప్రజలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పూర్తిగా మోసగించారని రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణ రెడ్డి అన్నారు. గురువారం మండలపరిదిలోని హాలహర్వి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి అదేశాలం మేరకు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. టిడిపి నియోజక వర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు దావీదు బూత్ కమిటీ అధ్యక్షులు నాగారాజు, వెంకన్న, గోవిందు, నాగేష్, ఎంకోబు,భాస్కర్,బజారి,రామాంజనేయులు,వెంకటరాముడు,వీరేష్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కౌతాలం రూరల్ : వైసీపీ పాలనలో ఇసుక సరఫరా ప్రజలకు కష్టం కాగా నాయ కులకు ఇష్టంగా మారిందని తెలుగుదేశం పార్టీ తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని బాపూరం, దమ్ముల దీన్నే, అగసలదిన్నె గ్రామాలలో"ఇదేం కర్మ రాష్ట్రానికి" కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షులు చన్న బసప్ప, ఉరుకుంద ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ మోహన్ రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి వెంకటపతి రాజు, నాయకులు డాక్టర్ రాజానందు, రమేష్ గౌడ్, వెంకట్ రెడ్డి, డాక్టర్ శక్షావలి పాల్గొన్నారు.

విద్యార్థులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జగన్ మామయ్య

విశాలాంధ్ర - గోనెగండ్ల : మండల కేంద్రమైన గోనెగండ్లలోని జెడ్పీ

హైస్కూలు నందు 8వ తరగతి చదివే విద్యార్థులకు 974 ట్యాబ్ లను నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు కూడా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా చదువుకునేందుకు వీలుగా ఇంగ్లీషు మీడియంతో పాటు తరగతి గదుల్లో సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్‌తో విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.ఈ ట్యాబ్‌ల వల్ల పేద పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తారని ప్రభుత్వ వర్గాలు వివరిస్తున్నాయన్నారు. ట్యాబ్ లెర్నింగ్ సిస్టమ్ పేద విద్యార్థులు నేర్చుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందని,ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతిలో ప్రవేశించిన ప్రతి విద్యార్థికి ప్రతి సంవత్సరం మారిన కంటెంట్‌తో కూడిన ఉచిత ట్యాబ్‌లు పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుం టోందని, ఇవి విద్యార్థులకు ఆఫ్‌లైన్‌లో కూడా పని చేస్తాయన్నారు. ఎంపీపీ నసురుద్దీన్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంఈఓ వినోద్ కుమార్, తహశీల్దార్ వేణుగోపాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహ్మద్, టౌన్ బ్యాంక్ చైర్మన్ యూకె. రాజశేఖర్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మన్సూర్, మండల యూత్ అధ్యక్షులు బందే నవాజ్, మండల కన్వీనర్ దొరబాబు, మాజీ కన్వీనర్ గోవిందు, కె.మహబూవలి, పేట మిన్నళ్ల, ఉరుకుందు, చికెన్‌రాజా,ఎంపీటీసీ పద్మనాగభుషనం,రఫీ పాల్గొన్నారు.

బొమ్మిరెడ్డి పల్లెలో 26న ఎద్దుల పోటీలు

విశాలాంధ్ర - వెల్దుర్తి : మండల పరిధిలోని బొమ్మిరెడ్డి పల్లె గ్రామంలో క్రిస్మస్ ఉత్సవాలలో భాగంగా ఈనెల 26వ తేదీన ఎద్దుల గిరక వందాల పోటీలు నిర్వహించబడును, మొదటి బహుమతి పదివేల రూపాయలు రెండవ బహుమతి 5000 రూపాయలు, మూడో బహుమతి మూడువేల రూపాయలు బహుమతులు ఇవ్వబడునని బొమ్మిరెడ్డి పల్లె గ్రామ హరిజన నాగరాజు నాయకంటి సుంకన్న పుల్లనలు తెలిపారు. ఈ పోటులో పాల్గొనేవారు రిజిస్ట్రేషన్ ఫీజు 300 రూపాయలు చెల్లించాలని సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9014520210, 9908500098.

దీపావళి టపాసులు పేలి బాలుడు మృతి

విశాలాంధ్ర - కర్నూల్ క్రైమ్ : కర్నూల్ నగరంలోని సీతారామ నగర్‌లోని ఇల్లూరినగర్‌లో దీపావళి టపాకాయలు పేలి ప్రేమ్ సందేశ్ (14) అనే బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. కృపాకర్ అనే బాలుడికి కాలుకు గాయం జరిగిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. కుమారుడి ఆకస్మిక మరణం జీర్ణించుకోలేని తల్లిదండ్రులు తల్లడిల్లిపోతూ రోధిస్తున్నారు. ఈ తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్న గోష చూస్తున్న స్థానికులు కంటతడి పెడుతున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారిస్తున్నారు. స్థానిక సమాచార మేరకు ఇక్కడ 20సంవత్సరాల నుంచి నిత్యజీవన్ రాజు అనే అడ్వకేట్ ఎటువంటి అనుమతులు లేకుండా బాణ సంచా తయారు చేస్తున్నాడని రెసిడెన్షియల్ ఏరియాలో ఇలా బాణ సంచా తయారు చేయటం మంచిది కాదని స్థానికులు ఎన్నోసార్లు చెప్పినా ఎవరి మాట లెక్క చేయకుండా బాన సంచి తయారు చేయిస్తున్నాడని స్థానికులు వాపోతున్నారు అయితే బాడీని పోలీసులు తరలించాలని ప్రయత్నించగా బాలుడు బంధువులు అడ్డగించడంతో పోలీసులు వారికి నచ్చచెప్పి పోస్టుమార్టం నిమిత్తం బాడీని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాణాసంచా తయారీసంస్థ నిర్వాహకులు నిత్యజీవన్‌రాజును అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. తల్లి దండ్రుల ఫిర్యాదు మేరకే కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

రాయలసీమ వెనుకబాటు తనానికి పాలకులే కారణం

విశాలాంధ్ర-ఆదోని రూరల్ : నాటి నుంచి నేటి వరకు రాయలసీమలోనే రాష్ట్ర ముఖ్య

మంత్రులుగా ఉన్నప్పటికీ రాయలసీమ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేక రాయలసీమ ద్వారా ఎన్నికైన ప్రజాప్రతినిధులే వెనుకబాటుతనానికి కారకులు అవుతున్నారని ఆర్సిసి రాష్ట్ర కార్యనిర్వా హక అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం ఆర్సిసి 3వ వార్షికోత్సవాన్ని వసంత ఫంక్షన్ వేదికలో ప్రతినిధుల మహాసభ జరుపుకొని అనంతరం వసంత్ టాకీస్ నుంచి వందలాదిమందితో శ్రీనివాస్ భవన్,భీమాస్ కూడలి నుంచి ర్యాలీగా బయలుదేరి రిక్రియేషన్ మైదానంలో బహిరంగ సభను ఆర్సీసీ రాష్ట్ర కార్యదర్శి రాజన్న అధ్యక్షతన రాష్ట్రాల కళాకారుల అధ్యక్షురాలు విమలక్క ఆధ్వర్యంలో కళాకా రుల ఘంటసాలతో ఘనంగా జరిగింది. ఈ సభను ఉద్దేశించి శ్రీకాంత్ రెడ్డి, రాయలసీమ విద్యావంతుల వేదిక అర్జున్, సీమ విద్యార్థి సంఘం నాయకుడు సీమ కృష్ణ మాట్లాడుతూ రాయలసీమలో ప్రజలు ఎదుర్కొంటాను సమస్యలపై, పొందాల్సిన హక్కుల కోసం రాజకీయ, కుల, మత, ప్రజా సంఘాలకు అతీతంగా ఆర్సీసీ వేదికగా పోరాటాలు చేసేందుకు కదలి రావాలని పిలుపునిచ్చారు. 52 ఎమ్మెల్యే స్థానాలు ఉన్న రాయలసీమలో 49 స్థానాలు వైసీపీ ప్రభుత్వానికి ఇస్తే రాయలసీమకు చేసింది ఏమీ లేదని వ్యాఖ్యానించారు. 100 టీఎంసీ లరామాంజనేయులు,దశరథరామిరెడ్డి, అరుణ్,రమణారెడ్డి, సుబ్బరాయుడు, సీమకృష్ణ, రవికుమార్, రంగనాయుడు, క్రాంతి నాయుడు, అర్జున్,రంగమునినాయుడు,రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి

విశాలాంధ్ర - ఆస్పరి : సంఖ్యాశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్

జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక నారాయణ ప్రైమ్ స్కూల్ లో డైరెక్టర్ దీప్తి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నరేష్ ఆచారి మాట్లాడుతూ 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరని, శుద్ధ గణితంలో ఈయనకు శాస్త్రీయమైన శిక్షణ లేకపోయినా గణిత విశ్లేషణ, సంఖ్యా శాస్త్రం, అనంత శ్రేణులు, అవిరామ భిన్నాలు లాంటి గణిత విభాగాలలో విశేషమైన కృషి చేశాడన్నారు. శ్రీనివాస రామానుజం గొప్పతనాన్ని, ఆయన మేథస్సు గురించి వివరించారు. విద్యార్థులు ఆయన ఆశయాల్లో ముందుకు సాగాలని పేర్కొన్నారు. అకడమిక్ డీన్ సతీష్ కుమార్, ఉపాధ్యాయులు అరుణ, రేష్మ,శ్వేత,రామ,గౌసియ,గంగమ్మ,రామకృష్ణ,నారాయణ పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : స్థానిక మాధవ నగర్ లోని నారాయణ పాఠశాలలో రామానుజన్ 135వ జయంతి నీ పురస్కారించుకుని గురువారం జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాటశాల ప్రిన్సిపాల్

మహమ్మద్ అల్తాఫ్ అధ్వర్యంలో నిర్వహించిన గణిత ప్రదర్శనలో ప్రభుత్వ బీఈడీ కళాశాల మాథ్స్ అధ్యాపకులు వనం రాజు పాల్గొన్నారు. విద్యార్థులూ స్వతహాగా తయారు చేసిన గణిత నమూనాలను వీక్షించారు. అంకెలను నమూనా పట్టికలను విద్యార్థులతో తెలుసుకున్నారు. అనంతరం ముఖ్య అతిథి మాట్లాడుతూ గణిత శాస్త్రంలో ఆయన చేసిన ఎన్నో లెక్కలు ,ఫార్ములాలు అన్ని ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచాయని, అందుకే రామానుజన్ సేవలకు గుర్తింపుగా భారత కేంద్ర ప్రభుత్వం ఆయన జయంతి గుర్తుగా జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించిందాని అన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్, ధ్రువపత్రాలను అందజేశారు. ఆర్ఐదుర్గా లక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ అమీనా,ముంతాజ్‌బేగం పాల్గొన్నారు.

పాఠశాల లెవెల్ కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర - వెల్దుర్తి రూరల్ : భారత ప్రభుత్వ క్రీడా మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మండల పరిధిలోని స్థానిక గోవర్ధనగిరి జిల్లా పరిషత్ పాఠశాల నందు బ్లాక్ లెవెల్ కబడ్డీ పోటీలు ఈనెల 26వ తేదీన నిర్వహించడం జరుగనున్నాయని డివిజన్ కోఆర్డినేటర్ కొండా లోకేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం నెహ్రూ కేంద్రం వారి ఆధ్వర్యంలో జరుతుందన్నారు. ఈ పోటీలలోవెల్దుర్తి,క్రిష్ణగిరి, బేతంచెర్ల, డోన్, ప్యాపిలి మండలాలలో నుంచి పాల్గొనవచ్చుని తెలిపారు. ఈపోటీలలో పాల్గొనాలను కునేవారు నెల 25వ తేదీలోపు వారి యొక్క టీంను రిజిస్ట్రేషన్ చేసుకోగలరు.రిజిస్ట్రేషన్ కొరకు కె.లోకేష్ 9441 642035, తడకల రామాంజనేయులు 8247716347లకు పోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

త్రిబుల్ ఐటీతో జి.పుల్లయ్య రవీంద్ర విద్యాసంస్థల ఒప్పందం

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : స్థానిక జి పుల్లయ్య, రవీంద్ర మహిళ

ఇంజనీరింగ్ కళాశాలలు ప్రతిష్టాత్మక త్రిబుల్ ఐటీ డిఎం తో ఒప్పందం చేసుకున్నాయి. ఈ ఒప్పందం మేరకు అధ్యాపకులకు ఆధునిక సాంకేతికతపై శిక్షణ బోధనలో మెలకువలు కర్యులం డెవలప్మెంట్ అంశాల్లో త్రిబుల్ ఐటీ బృందం తర్ఫీదు ఇవ్వనుంది. అవగాహన ఒప్పందంపై కళాశాల చైర్మన్ జీవిఎం మోహన్ కుమార్ త్రిబుల్ ఐటీ డిఎం డైరెక్టర్ బి విఎల్ఎన్ సోమయాజులు సంతకాలు చేశారు. సందర్భంగా కళాశాల చైర్మన్ మాట్లాడుతూ ఈ ఒప్పందం వలన తమ విద్యార్థులను మరింత సాంకేతిక పరిజ్ఞానం పైపు ఆకర్షించేలా కృషి చేస్తామన్నారు.

ఈరన్న స్వామికి విరాళం

విశాలాంధ్ర - కౌతాళం : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్న స్వామికి ఎమ్మిగనూరు నియోజకవర్గం గుడికల్లు గ్రామానికి చెందిన నారాయణ లక్ష రూపాయలు నగదును స్వామివారి ఆలయ అభివృద్ధి కోసం విరాళం ఇచ్చారు. దేవాలయ అధికారులు దాతకు స్వామి వారి దర్శనం, ప్రత్యేక పూజలనంతరం స్వామివారి శేష వస్త్రాలు, ప్రసాదములు, జ్ఞాపిక అంద జెసి సన్మానించారు. ఆలయ అభివృద్ధి కోసం భక్తులు తమవంతుగా విరాళాలు అందజేసి సహకరించాలన్నారు.

పంట నమోదు పగడ్బందీగా చేపట్టండి

విశాలాంధ్ర - వెల్దుర్తి : మండలంలోని రవి పంట సాగు చేసిన ఏ ఒక్క

రైతుని వదలకుండా రైతు భరోసా సిబ్బంది గ్రామ విఆర్ఓ సర్వేలు వారు అజమాసితో పంట నమోదు పగడ్బందీగా చేయాలని మండల వ్యవ సాయ అధికారి అక్బర్ బాషా అన్నారు గురు వారం మండల పరిధిలోని చెరుకులపాడు మల్ల వల్లె గ్రామాలలో రబిలో వేసిన పంట నమోదు కార్యక్రమాన్ని తనిఖీ చేపట్టారు. వారు మాట్లాడుతూ ఇనాము భూములు దేవాదాయ భూములు వక్ఫ్ భూములు డి పట్టా రిజిస్ట్రేషన్ పేర్లతో ద్వారా భూములు సాగు చేస్తున్న రైతులకు కూడా పంట నమోదు చేసుకొనుటకు అవకాశం ఉందని అన్నారు. కవులు పైసాగు చేస్తున్న కవులు రైతుల యొక్క పంట పొలాలను కూడా పంట నమోదు తప్పనిసరిగా చేయాలని వారికి ఆదేశించారు.

పోలీసు ఉద్యోగాలకు వయోపరిమితి పెంచాలి

విశాలాంధ్ర - ఆస్పరి : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎస్ఐ,

కానిస్టేబుల్ అర్హత ఎంపికలో వయోపరిమితితో పాటు పరీక్ష ఫీజు గడువు పెంచాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కారుమంచి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్, అంబేద్కర్ సర్కిల్, ప్రధాన రహదారుల గుండా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పోలీసు ఉద్యోగాల్లో వయోపరిమితి పెంచాలని బిక్షాటన నిర్వహించారు.ఈ సందర్భంగా కారుమంచి మాటాడుతూ ప్రతి ఏడాది 6700 ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఎన్నికల సందర్భంగా వైఎస్.జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఆ హామీ మేరకు మూడు సంవత్సరాలకు 20 వేలకుపైగా పోస్టులు భర్తీ చేయాల్సి ఉందని తెలిపారు. ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల సంఖ్యను 6,500 నుండి 21 వేలకు పెంచాలని కోరారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి అభ్యర్థుల వయోపరిమితిని, ఉద్యోగాల సంఖ్యను, పరీక్ష సమయాన్ని కనీసం మూడు నెలలకు పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరుద్యోగులను సమీకరించి ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాడుతామని హెచ్చరించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి, సీనియర్ నాయకులుఉరుకుందప్ప,ఏఐవైఎఫ్ మండలం కార్యదర్శి రమేష్, ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శులు దస్తగిరి, ఇస్మాయిల్, సురేష్, ఏఐవైఎఫ్ నాయకులుచంద్ర,రేవన్,వీరాంజనేయులు, చందు పాల్గొన్నారు.

పాఠశాల గదుల్లోనే చెత్తచెదారం

విశాలాంధ్ర - హొళగుంద : జిల్లా పరిషత్ హై స్కూల్లో చెత్తాచెదారం కుప్పలుగా పడి ఉన్నాయని ప్రజలు ఆరోపించారు. హై స్కూల్ గదుల్లో చెత్త చెదారం ఉండడం వల్ల పిల్లల చదువు తోపాటు విద్యార్థుల ఆరోగ్యానికి దెబ్బ అని ప్రజలు వాపోయారు. హై స్కూల్ గదుల్లోనే చెత్తచెదారాన్ని ఊడ్చి ఊరు బయట వేయాల్సిన సిబ్బంది గదుల్లోనే కుప్పలు కుప్పలుగా నిర్లక్ష్యంగా విడిచిపెట్టారని ప్రజలు పేర్కొన్నారు .వచ్చి గుడ్లను ఎక్కడంటే అక్కడ విసిరి వేయడం వల్ల దుర్వాసనం భరించలేకపోతున్నామని విద్యార్థులు తెలిపారు.విద్యార్థులకు ఎంతో మంచి వాతావరణంలో కల్పించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని ప్రజలు స్పష్టం చేశారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు